# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## కాంగ్రెస్‌కు ఓటేస్తే.. రైతుకు కన్నీళ్లే..

- కాంగ్రెస్ వస్తే.. వ్యవసాయం ఖతం
- 10 హెచ్‌పీ మోటార్లు.. భస్మాసుర హస్తమే
- పాత రోజులు మరిచిపోలేదని రైతుల ఆవేదన
- రైతుల నోట ఒకటే మాటే.. మళ్లీ సారు.. హ్యాట్రిక్ సర్కారు
- హస్తం పార్టీకి ఓటేయం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు వ్యవసాయరంగానికి 6 గంటల కరెంటు రెండు, మూడు విడతలుగా ఇచ్చేవారు.. దాని పరిణామాలు పంట నష్టాలు, రైతు ఆత్మహత్యలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు, రాస్తారోకోలు, కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు.. ఇవన్నీ పచ్చిగా కండ్లముందు కదలాడే మరిచిపోలేని దృశ్యాలు, అనుభవాలను మేం మరిపోలేదని రైతులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ఒకరు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని, రైతులు 10 హెచ్‌పీ మోటర్లు వాడుకుంటే చిన్న చిన్న కమతాలుగా ఉన్న చిన్న, సన్నకారు రైతులకు మూడు గంటల కరెంటు కంటే ఎక్కువ అవసరం ఉండదనే చెప్పడం విడ్డూరంగా ఉందని వారు మండిపడుతు న్నారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు ఇంకా కండ్ల ముందు కదలాడుతున్నాయని గుర్తుకు తెచ్చుకుంటున్నారు. తమను గోసపుచ్చుకున్న హస్తం పార్టీని ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కనివ్వకుండా తరిమికొడతామని శపథం చేస్తున్నారు. అలవిగాని హామీలతో తెలంగాణలో ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నా లు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. పాచిక పారకపోవడంతో కుట్రలకు తెరలేపిందని రైతులు పేర్కొంటున్నారు.

### కాంగ్రెస్ వస్తే మళ్లీ రోడ్డెక్కాల్సిందే..



మా బతుకులు బాగుండడం కాంగ్రెస్ నాయకులకు ఇష్టం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 3గంటల కరెంటు ఇస్తుందంట, 10హెచ్‌బీ మోటర్లతో పొలానికి నీటిని పారించవచ్చని రేవంత్ చెప్పడం అవివేకం. కాంగ్రెస్ హయాంలో కరెంటు కోసం గోసలు పడ్డం, ఆ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ రోడ్డెక్కి కరెంటు కోసం ఆందోళనలు చేయాలి. ఇప్పుడున్న 24గంటల కరెంట్‌తో అవసరం ఉన్నప్పుడు వెళ్లి పంటలకు నీరందిస్తున్నాం. అందుకే సీఎం కేసీఆర్ సార్‌కు అండగా ఉంటా.. **- గొర్లకాడి మోహన్, రైతు, పర్సాపూర్, కొడంగల్**

### వాళ్లకు రైతుల పవర్ చూపిస్తాం..



పూటకో మాట మాట్లాడుతున్న కాంగ్రెస్‌కు రైతుల పవర్ చూపిస్తాం. మూడు గంటల కరెంటుతో ఎవుసం ఎలా చేస్తారో ఆ నాయకులు చెప్పాలి. పొలాలను బీడు పెట్టుకోమని చెప్పకుండానే చెబుతున్నది. రేవంత్‌రెడ్డి మా టలతో మళ్లీ మొదటికి వచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. ఇంత కు ముందు కాంగ్రెస్ పాలనలో ఎంత అరిగోస పడ్డామో.. ఇప్పుడు కేసీఆర్ పాలనలో అంతకు మించి సుఖపడుతున్నాం. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే నిండా మునుగుడే. మళ్లీ సీఎం కేసీఆర్ సారే రావాలి. **- కుమ్మరి బాలప్ప, రైతు, చెల్లాపూర్, దౌల్తాబాద్**

### ఆ పార్టీతో వ్యవసాయం సాగదు



కాంగ్రెస్ పార్టీ చెప్పినట్లుగా మూడు గంటల విద్యుత్ ఇస్తే వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదు. ప్రస్తుతం రోజంతా విద్యుత్ సరఫరా ఉండడంతో అవసరమైన సమయంలో బోర్ల పరిస్థితులకు అనుకూలంగా పంట సాగు చేస్తున్నాం. 3 గంటల విద్యుత్ సరఫరాతో పంటలు ఎండిపోవడం ఖాయం. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 10హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం సాగనేది అసాధ్యం. రైతు బాగు.. సాగుకు ఉచిత కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్‌కే మా మద్దతు. **- ఎం.రాజు. రైతు, అంగడి చిట్టంపల్లి, పూడూరు**

### 3 గంటలంటే.. రైతులు కష్టాలపాలే



సీఎం కేసీఆర్ సారు వ్యవసాయానికి అందిస్తున్న 24 గంటల కరెంటే మాకు కావాలి. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ఇద్దామనుకున్న మూడు గంటల కరెంటు మాకొద్దు. అయినా కాంగ్రెస్ వచ్చేదుందా? సచ్చేదుందా? మేం బీఆర్‌ఎస్ వెంటే ఉంటాం. వ్యవసాయానికి కేవలం 3 గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని కాంగ్రెసోళ్లు చాలా విడ్డూరంగా మాట్లాడుతున్నారు. రైతులను కష్టాల పాలు చేసే కాంగ్రెస్ ప్రభుత్వం మాకొద్దు. బీఆర్‌ఎస్ ప్రభుత్వమే మాకు ముద్దు. **- ఖీరా సింగ్, రైతు, ఎర్రగడ్డ తండా, పెద్దేముల్**

### కాంగ్రెస్ చేతకానితనం



రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లో మీటర్లు పెట్టారు. కర్ణాటకలో ఈ రోజో రేపో పెట్టబోతున్నారు. తెలంగాణలో ఆ పరిస్థితిని ఏ రైతు కోరుకోవడం లేదు. మూడు గంటల కరెంటు చాలని రైతులను ఆగం చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కరెంటు షాకులతో, పాము కాట్లకు గురై చాలా మంది రైతులు చనిపోయారు. 10 హెచ్‌పీ మోటరు రేవంత్ రెడ్డి ఇప్పిసాడా? మాకు 24 గంటల కరెంటే ఇచ్చే కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలి.

**- రమేశ్, హాజీపూర్, యాలాల**

### తప్పతోవ పట్టించే యత్నం



కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు. మోటర్లకు మీటర్లు పెట్టి 24 గంటల కరెంట్ లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి రైతులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కరెంట్‌పై రేవంత్‌రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడుతుండు. ఓసారి మూడు గంటలే ఇస్తామని, ఇప్పుడేమో 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అంటున్నడు. తెలంగాణలో కాంగ్రెస్ వస్తే రాష్ట్రం అంధకారమే. మాకు ఇప్పుడే బాగుంది. రైతుపక్షపాతి సీఎం కేసీఆర్‌తోనే సాగు పండుగైంది. మేమంతా సారుకే సపోర్టు చేస్తాం. మళ్లీ బీఆర్‌ఎస్ సర్కారునే తీసుకువస్తాం.

**- అంజయ్య, గంగాసాగర్, తాండూరు**

### నట్టేట ముంచడమే..



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ ఇస్తామని చెప్పడం రైతులను నట్టేట ముంచడమే అవుతుంది. వాళ్లు ఇచ్చే మూడు గంటల కరెంట్‌తో ఎకరా పొలం కూడా పారదు. 24 గంటల కరెంట్ ఇచ్చే సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే రైతుల మద్దతు. రైతులను ఆదుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వమే మాకు కావాలి. **- బాలప్ప, బషీరాబాద్**

### ఒక్క మడి కూడా పారదు



సాగుకు మూడు గంటల కరెంట్‌తో ఒక్కమడి కూడా పారదు. కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే నడువదు. వాళ్ల పాలన ఎట్లుంటదో మా రైతులకు తెలుసు. వాళ్ల పాలనలో బతుకుడు ఉండదు, సచ్చుడే. ఆరిగోస పెడుతారు. ఒకప్పుడు కరెంట్ ఇయ్యక ఎంత నరకం చూపెట్టిండ్రో ఇంకా మరిచిపోలే. ఇప్పుడు బీఆర్‌ఎస్ గవర్నమెంట్ల మంచిగ బతుకుతున్నం. 24 గంటల కరెంట్‌తో రెండు పంటలు మంచిగా పండుతున్నాయి. కాంగ్రెసోళ్లు అన్నట్టు మూడు గంటల కరెంట్ అంటే ఎవుసం ఆగమవుతుంది. వాళ్లు వచ్చేది లేదు. సచ్చేదిలేదు. ఇప్పుడు మంచిగా ఉండి కష్టాలు ఎవడు తెచ్చుకుంటాడు. కాంగ్రెస్ పార్టీని ఎవడు రానిస్తాడు. **- జె.రాములు, మద్దూరు (కొత్తపల్లి)**

### ఆ కష్టాలు మళ్లీ మాకొద్దు



పాత కాలపు కరెంటు కష్టాలు మళ్లీ మాకొద్దు. కాంగ్రెస్ రాజ్యం ఉన్నప్పుడు చేన్ల దగ్గర కరెంటు కోసం రాత్రనక పగలనక నిద్రలు కాచి మడి తడుపుకునేవారం. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే అడిగే దిక్కే లేకుండే. కాంగ్రెస్ ఇచ్చే మూడు గంటల కరెంటుతో నా పొలం ఒక్క మూల కూడా పారదు. పొలాలను బీడు పెట్టుకోలేం. కేసీఆర్ సారు ఇస్తున్న కరెంటుతో పంటలను సాగు చేసుకొని హాయిగా జీవిస్తున్నాం. పాత కాలపు కష్టాలు మా బిడ్డలకు రాకూడదని కేసీఆర్ సారు 24 గంటల కరెంటు వదులుతున్నాడు. అందుకే కాంగ్రెస్‌కు ఓటేయం. **- పసుపుల భీరయ్య, రైతు, చిన్నాయిపల్లి, మహ్మదాబాద్**

### రేవంత్ మాటలు సరి కావు..



3 గంటల కరెంటు విషయంలో రేవంత్‌రెడ్డి మాటలు సరైనవి కావు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలతో వ్యవసాయం సక్రమంగా చేసుకోలేకపోయాం. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్నాం. బోరు బావులో 3హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు పంటలకు సరిపోతాయి. కాంగ్రెస్‌కు అధికారమిస్తే మేమంతా కష్టాలు కొనితెచ్చుకున్నట్లే. మాకు కేసీఆర్ సారే కావాలి.

**- పెంటయ్య, మోమిన్‌కలాన్, ధారూరు**

### 10హెచ్‌పీతో నష్టమే..



కాంగ్రెస్ పార్టీ చెబుతున్న 10 హెచ్‌పీ మోటర్లతో రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు. తీవ్రంగా నష్టం మాత్రం ఉంది. మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులు నీరు పారబెట్టుకునేందుకు సమయం సరిపోదు. నాలుగు ఎకరాలు తడవాలంటే 3 గంటలు ఎలా సరిపోతుంది. మళ్లీ ఎనకటి రోజులు వస్తే రైతులు వ్యవసాయాన్ని వదిలేసుకోవాల్సిందే. 3 గంటల కరెంట్ వద్దు.. కాంగ్రెస్ వద్దు. మాకు 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వమే కావాలి.

**- రాంరెడ్డి, మద్గుల్ చిట్టంపల్లి, వికారాబాద్**

### మళ్లీ పాత రోజులే..



బోరు బావుల కాడ కరెంట్ కోసం పడిగాపులు కాయాల్సి వచ్చేది. ఎంతో మంది పాము కాటుకు, కరెంట్ షాక్‌లకు మరణించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆ తిప్పలు లేదు. అవసరం ఉన్నప్పుడు మోటర్ పెట్టుకొని నీరు పారబెట్టుకోవచ్చు. కాంగ్రెస్ వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయి. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే రైతులు సంతోషంగా ఉన్నారు. 3హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లు రైతులకు అవసరం. పంటలు సాగు చేసుకునేందుకు కరెంట్ ఇస్తే చాలు.

**- అంతిరెడ్డి, యాచారం, బంట్వారం**